# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 26 సెప్టెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## ఎమ్మెల్సీ బరిలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత

- బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికి యువత
- కొత్తకొండ వీరభద్ర స్వామి దర్శించుకున్న నరేందర్ రెడ్డి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకనవుతానని ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్త కొండ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న నరేందర్ రెడ్డిని పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీతో స్వాగతం పలికి సన్మానించారు.. ఈ సందర్భంగా ముల్కనూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు..అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగులు, ఉద్యోగుల సమ స్యల పరిష్కారం కోసమే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు అన్నారు.. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక,జాబ్ క్యాలెండర్లు విడుదల కాక, ఒకవేళ నోటిఫి కేషన్లు వచ్చినా, ఎగ్జామ్స్ పెట్టినా, ఉద్యోగ నియా మకాలు పూర్తికాక నిరుద్యోగులు, ఏండ్లు గడు స్తున్నా డీఏ, ఇంక్రిమెంట్స్ తదితర బకాయిలు రాక, సమస్యలు తీరక ఉద్యోగులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే తాను నిరుద్యోగులు, ఉద్యోగుల తరపున గళం వినిపించేందుకు కరీంనగర్. నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించు కున్నట్టు తెలిపారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా స్వ చ్ఛందంగా సేవ చేస్తానన్నారు. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలుపుతూ, గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసి గెలిచిన వారందరూ రాజకీయ నాయకులు కావడం వలన వారు నిరుద్యోగుల గురించి కానీ, ఉద్యోగుల సమస్యల గురించి గానీ పట్టించుకోకుండా రాజకీయాలు చూసుకున్నారు. నన్ను గెలిపిస్తే ఒక విద్యావేత్తగా విద్యాసంస్థల అధినేతగా నిరుద్యోగుల కు జాబ్ క్యాలెండర్ సక్రమంగా అమలుకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఏ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని విలేకరులు అడుగగా ప్రస్తుతం ఎన్రోల్మెంట్ పై దృష్టి సారించామని, ఏ పార్టీ అవకాశం ఇచ్చిన పోటీ చేస్తానని ఒకవేళ పార్టీలో అవకాశం ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటాను తెలిపారు. పట్టభద్రులు ఎన్రోల్మెంట్ చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాలలో సుమారు 30 లక్షల వరకు పట్టభద్రులు ఉండగా గత ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలిచినప్పుడు లక్ష ఇరవై వేలు మాత్రమే నామమాత్రంగా ఎన్రోల్ చేసుకున్నారని తెలిపాడు. గతంలో ఓటు హక్కు పొందిన వారు కూడా మళ్లీ కొత్తగా ఎన్రోల్ చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ డ్యూటీ మీట్



- దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బందిని ప్రోత్సహించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ డీ.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 25( నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా గౌరవ డిజిపి గారి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారి పర్యవేక్షణలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ గారి ఆద్వర్యంలో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4%ష్ట్ర% రోజు రాజన్న సిరిసిల్లలో నిర్వహించే జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని ఆరోజు ఎంపిక బడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు.

- మిగతా 4లో

## మినీ జాతర పనులు
# నాణ్యతతో చేయాలి



- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- పనులు దీర్ఘకాలికంగా ఉండేలా చేపట్టాలే
- భక్తులకు ఇబ్బందులులేకుండా చూసే బాధ్యత మనదే
- పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటా
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మినీ మేడారం  జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మినీ జాతర పనులు నాణ్యతతో చేపట్టి మహాజాతరకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి రానున్న మినీ మేడారం జాతరపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ ఆయా పనులు శాశ్వతంగా ఉండకపోవడం వల్ల మరల అవే పనులు చేపట్ట వలసివస్తున్నదని ఆమె వాపోయారు. ఇప్పటి నుండి చేపట్టే పనులు దీర్ఘకాలంగా ఉండే విధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

- మిగతా 4లో

## వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేసి
# నగరపాలక సంస్థ ఆదాయం పెంచాలి

- కరీంనగర్ నగరపాలక సంస్థ లో రెవెన్యూ విభాగం సమీక్షా సమావేశం
- ఆస్తిపన్నుల వసూలుపై ఆర్వో, బిల్ కలెక్టర్లతో చర్చించిన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం న్యూస్ ) :** నగరపాలక సంస్థ 2024బి25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను డిసెంబర్ లోగా 100 శాతం వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం రోజు రెవెన్యూ విభాగం ఆర్ వో, ఆర్ ఐలు, బిల్ కలెక్టర్లతో సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశం లో ఆస్తి పన్ను డిమాండ్, పన్నుల వసూలు, సెల్ఫ్ అసెస్ మెంట్లు ఇతర అంశాల పై రెవెన్యూ విభాగం అధికారులతో కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. బిల్ కలెక్టర్ల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం పన్నుల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ,బిల్ కలెక్టర్ వారిగా మీకు ఇచ్చిన డిమాండ్ ప్రకారం వంద శాతం ఆస్తిపన్నులను తప్పక వసూలు చేసి నగరపాలక సంస్థ ఆధాయాన్ని మెరుగు పరచాలని ఆదేశించారు. పన్నులు వసూలు చేస్తేనే నగర అభివృద్ధి కి దోహద పడుతుందని అన్నారు. ప్రతి బిల్ కలెక్టర్ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ లో ఉదయం 7 గంటలకే ఫీల్డ్ లో ఉండాలని అన్నారు. డోర్ టూ డోర్ తిరిగి ఆస్తి పన్నులు వసూలు చేయాలని వారు. 44 కోట్ల నగరపాలక సంస్థ డిమాండ్ ను డిసెంబర్ లోగా వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. ముఖ్యంగా మొండి బకాయి దారుల పై ప్రత్యేక దృష్టి పెట్టి పన్నులు పూర్తిగా కట్టించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఎళ్ళ తరబడి పన్నులు కట్టకుండ ఉన్న వారికి నోటీసులు జారీ చేసి పన్నులు వసూలు చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఆదాయ పన్ను వసూలు సమయంలో ఆర్వో, ఆర్ ఐ ల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలని ఫీల్డ్ లెవల్ పరిశీలించాలన్నారు. నగరపాలక సంస్థ అసెస్మెంట్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. న్యూ అసెస్మెంట్ల విషయంలో ఫీల్డ్ విజిట్ తప్పని సరి అన్నారు. ప్రతి అసెస్మెంట్ ను ఫీల్డ్ విజిట్ అనంతరమే పరిష్కరించాలన్నారు. నగరపాలక సంస్థ ఆధాయ పన్నులను టార్గెట్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓగా కేతిరి దామోదర్ రెడ్డి



**మల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల విద్యాధికారి ఎంఈఓ గా కేతిరి దామోదర్ రెడ్డి రాఘవపేట-జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ను నియమిస్తూ విద్యా శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మల్లాపూర్ మండల విద్య వనరుల కేంద్రం ఎంఆర్సీలో బుధవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. కేతిరి దామోదర్ రెడ్డి మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**మల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయుల బృందం కలిసి ఏఎంసీ చైర్మన్ అనతడుపుల పుష్పలత నర్సయ్య ను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో గుండంపల్లి మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ భూపల్లి దేవయ్య, గడ్డం లక్పతి రెడ్డి నాసన్ తిరుపతిరెడ్డి చెవుల రవి గంగాధర్ ఎలేటి నర్సారెడ్డి గడ్డం అశోక్ రెడ్డి కొంపల్లి రాకేష్ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అందరికీ స్ఫూర్తిదాయకం

# పండిత్ దీన్ దయాళ్

• మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు



**అల్వాల్, సెప్టెంబర్ 25( నినాదం న్యూస్) :** భారతీయ జన సంఘ్ మొదలుకుని భారతీయ జనతాపార్టీ ఆవిర్భావం వరకు సిద్ధాంత కర్తగా ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశనం చేసిన వ్యక్తి పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ యొక్క మార్గదర్శనం మనమందరం కొన సాగాలని మాజీ ఎమ్మెల్సీ, గ్రేటర్ హైదారాబాద్ బిజేపి అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ 393, 394 బూత్ పరిధిలో ఆయన పర్యటించారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వారోత్సవాలు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు తెలిపారు. అనంతరం అన్ లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్కరూ 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయ ప్రకాష్, రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్ రామ్మోహన్ గౌడ్, రాఘవేంద్ర చారి, రమాకాంత్, సునీల్, లక్ష్మీకాంత శర్మ, కరుణశ్రీ, అనురాధ, కవిత కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు కొనసాగిద్దాం

• బీజేపీ జిల్లా అధ్యక్షులు
కరీంనగర్ గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండల నాయకులకు కార్యకర్తలకు బిజెపి పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి. భారతీయ జనతా పార్టీ పూర్వపక్షమైన భారతీయ జన సంఘం స్థాపన సమయంలో వ్యవస్థాపకులైన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అభ్యర్థన మేరకు ఆర్ఎస్ఎస్ రెండవ సర్సంగజాలక్ అయినా ఆర్ఎస్ఎస్ లో పూర్తి సమయం ప్రచారక్ గా పనిచేస్తున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయని జన సంఘం సిద్ధాంతకర్తగా నియమించారని ఆయన తెలిపారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ తనకున్న మేధాశక్తితో భారతీయ జన సంఘం కు దశ దిశను రూపొందించి ఏకాత్మక మానవతావాదము అనే సిద్ధాంతమును రూపొందించినాడు దీని ఆధారంగానే ఇప్పుడు మన భారతీయ జనతా పార్టీ కూడా నడుచుకుంటుంది. మన పార్టీలో ప్రతీ కార్యకర్తకు దేశభక్తి జాతీయ భావాలు కలిగి ఉండాలని మనందరికీ నేషన్ ఫస్ట్, పార్టీ సెకండ్ పర్సన్ లాస్ట్ అనే అద్భుతమైన సూక్తిని బోధించిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, అంతేకాకుండా భారతదేశంలోని పేదలలో అతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని మనకు మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ. కావున మనమందరం వారు సూచించిన మార్గములో ప్రయాణించి భారతదేశమును విశ్వగురు స్థానములో నిలబెట్టడానికి మనమందరము క్రమశిక్షణతో, నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేద్దామని ఈ సందర్భంగా మీకు సూచిస్తున్నాను. మరి ఇది జరగాలంటే మన బూత్ కమిటీలను పటిష్టం చేసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోనూ పార్లమెంటుకు జరిగే ఎన్నికలలో మన సత్తాను చాటాలని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను. జైహింద్, జై భారత్, భారత్ మాతాకీ జై. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నరసింహ రాజు,మాడ గౌతమ్ రెడ్డి,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఉప్పర రమేశ్,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, కంకణాల సురేందర్ రెడ్డి, తడిగొప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్, చదువు సాయిరెడ్డి, స్వామి దాసు, రాజన్న, నల్లగొండ వినయ్, కమ్మగని అజయ్, కంధాల రాజేందర్,గుడి కందుల శ్రీనివాస్, గురు కుంట్ల అనిల్, ముర హరి గోపాల్ పాల్గొన్నారు.

# చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయండి




• జిల్లా పంచాయతీ
అధికారి వీరబుచ్చయ్య

**మంథని సెప్టెంబర్ 25( నినాదం న్యూస్) :** చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు మండలంలోని గ్రామపంచాయతీలలో చెత్తను సేగ్రిగేషన్ షెడ్డు కు తరలించాలన్నారు. బుధవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయములో జరిగిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని డైలీ సానిటేషన్, ఎలక్షన్ ఎలక్ట్రోల్స్, టాక్స్ కలెక్షన్, కరెంట్ బిల్లుల పేమెంటులు, ట్రేడ్ లైసెన్స్ , స్వచ్చతా హి సేవ, ఎస్ డబ్ల్యూ ఎం. షెడ్ కంపోస్ట్ ప్రిపరేషన్, ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ సర్వే ఇతర అంశముల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2024 మాసము చివరి వరకు ఇంటి పన్ను వసూలు సమస్త గ్రామపంచాయతీలలో 100% పూర్తి చేయాలని ఆదేశించినారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను సంబంధిత యాప్ ద్వారా సర్వే నిర్వహించి త్వరగా పూర్తి చేయలయన్ని ఆదేశించారు. కరెంటు బిల్లులు గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు సకాలంలో చెల్లింపులు చేయాలని, నిర్లక్ష్యం వాహిస్తే సంబంధితులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపీడీవో పూర్ణచంద్రావు , ఎస్ బి ఎం కోఆర్డినేటర్లు రాఘవులు, రేణుక, మంథని మండల పంచాయతీ అధికారులు శేషయ్య , సూరి, ముత్తారం మండల అధికారి బేరి కిరణ్ మంథని డివిజన్ పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయత్ కంప్యూటర్ ఆపరేటర్లు కారోబార్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం మార్చాలని ఏడీకి వినతి



**అల్వాల్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆదేశాల మేరకు ఆల్వాల్ లోని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ఏడి నీ కలిసిన దినకర్ నగర్ కాలనీ వాసులు కలిసి రోడ్ నెంబర్ 15 లో ఎలక్ట్రిక్ పోల్ ని మార్చాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం ఏ డి ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు నారాయణ, దేవ్ కుమార్ , శ్రీనివాస్ , రాకేష్ , సతీష్ మరియు ఇతరులు ఇంజనీర్ గారిని ఎలక్ట్రిక్ పోల్ ని వేరేచోట చోటికి మార్చాలని కోరారు.



## దీన్ దయాల్ ఆశయాల

# దిశగా నడుచుకుందాం

**అల్వాల్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** భారతీయ జన సంఘ్ మొదలుకుని భారతీయ జనతాపార్టీ ఆవిర్భావం వరకు సిద్ధాంత కర్తగా ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశనం చేసిన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ యొక్క మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వారోత్సవాలు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. బుధవారం ఆనంద్ బాగ్ లోని కార్పొరేటర్ శ్రావణ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తండ్రి బిజెపి సీనియర్ నాయకులు రాంబాబు. ప్రభు గుప్తా, మాజీ కౌన్సిలర్ ఆనంద్, సునీల్ యాదవ్, వెంకటేష్, వేణు యాదవ్, రవి, పాల్గొన్నారు

## పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- హనుమకొండ డీఆర్డీఓ నాగ పద్మజ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్డిఓ నాగపద్మజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగ పద్మజ మాట్లాడుతూ మండలంలో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను రోజువారిగా గ్రామాల్లో చేపట్టి పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు. గ్రామ వీధులు, రోడ్లు, మురుగునీటి కాలువలో శుభ్రం చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాల న్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, ప్రతి గ్రామంలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. ఈనెల 30 న గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అక్టోబర్ 2న మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలని పంచాయతీ కార్యద ర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎంపీవో నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, పిఆర్ ఏఈ వినయ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీషర్ట్ల వితరణ



**వెల్గటూర్,సెప్టెంబర్25(నినాదం న్యూస్):** మండలంలోని ముత్తునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు,కరీంనగర్ రాజరాజేశ్వర,ధర్మారం లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో 75 మంది విద్యార్థులకు టీ షర్టు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పలు పూల మొక్కలు నాటారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యా వృద్ధిని కాంక్షించడంతో పాటు, వారిలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఈ టీ షర్టు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు లయన్స్ క్లబ్ బాధ్యులు పేర్కొన్నారు.అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా ఉంటున్న లయన్స్ క్లబ్ విద్యార్థులకు తోడ్పాటు అందించడాన్ని ప్రధానోపాధ్యాయురాలు విమలాదేవి కొనియాడారు.కార్యక్రమంలో అధ్యక్షురాలు లయన్ వి.శశికళ, సంపతి కుమారి క్లబ్ మహిళా సాధికారత, బోర్డు డైరెక్టర్ వి.బాలకృష్ణారావు ధర్మారం లయన్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌శెట్టి, కార్యదర్శి ముజాహిద్, ట్రెజరీ కట్టా రమేష్ లయన్ జడ్‌పిహెచ్‌ఎస్ ముత్తునూరు సిబ్బంది సీనియర్ ఉపాధ్యాయులు సీహెచ్ నర్సింగం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్కనూరులో విద్యార్థుల సైకిల్ ర్యాలీ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం ముల్కనూరులో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అవర్ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ అశ్రిత విద్యార్థులకు ప్రపంచ పర్యాటక దినోత్సవం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆశ్రిత మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ సంస్కృతులను కాపాడటం లో పర్యాటక రంగం చేయూతనందిస్తుందన్నారు. 1980 నుంచి ఐక్య రాజ్య సమితి సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవంగా నిర్వహి స్తుందని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్ అధ్యాపక బృందం శ్రీనివాస్, సందీప్, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీడీఎసయూ అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయండి

**జమ్మికుంట,సెప్టెంబర్ 25 ( నినాదం న్యూస్) :** పి డి ఎస్ యు అర్ధ శతాబ్దోత్సవ సభ అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్నారని హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు...ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పి డి ఎస్ యు నిలబడి విద్యార్థుల విద్యా హక్కుల కోసం వీరోచితంగా పోరాడిందని అన్నారు.. దున్నేవారికే భూమి నినాదంతో దేశంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరి శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాలతో ప్రభావితమైన ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో పి డి యస్ ను ఏర్పరిచారని అప్పటివరకు ఉస్మానియాకే పరిమితమైన పిడిఎస్ జార్జిరెడ్డి విరమరణంతో 1974లో కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నేతృత్వంలో పి డి ఎస్ యు ఏర్పడిందని 1974 అక్టోబర్ 12,13 మొదటి రాష్ట్ర మహాసభ హైదరాబాద్ లో జరుపుకుందని అన్నారు..2024 అక్టోబర్



నాటికి 50 ఏళ్లు నిండుతున్నాయని వారు అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి 75 సంవత్సరాలు కావస్తున్న అయినా ఇంతవరకు పేదవారికి విద్య వైద్యం ఉపాధి దొరకడం లేదని అన్ని రంగాలలో అసమానతలు పెరుగుతున్నాయని పాలకులు మారుతున్న వారి స్వభావం వారి విధానాలు మారడం లేదని ముఖ్యంగా బీజేపీ గత 10 ఏండ్లుగా పచ్చి మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబించిందని దేశ భవిష్యత్తును కార్పొరేట్ వ్యవస్థల చేతుల్లో పెట్టి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ కర్ణులకు నిచ్చెన వేసిందని వారు అన్నారు.ధ్వంసం అవుతున్నా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ను వ్యతిరేకించాలని, అందరికీ సమానమైన శాస్త్రీయమైన విద్య కోసం పోరాడాలని వారు అన్నారు.అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్ద ఉత్సవ సభను ఉభయ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో జరుపుతున్నామని, ఈ సభకు విద్యార్థిని, విద్యార్థులు,పూర్వ నాయకులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని వారు కోరారు...ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ, జిల్లా నాయకులు కొయ్యడ బాబు,ఎండీ అస్లాం, రాకేష్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** జనహిత సేవా సమితి,జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంట చౌరస్తా వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని,ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2021న ప్రారంభించామని తెలిపారు.దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం



నిర్వహిస్తున్నామని నేటితో 281వ సారి దాత కీర్తి శేషులు పేరపల్లి ఉదయ్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు యాచకు లకి,నిరుపేదలు,కూలీలు, చిరువ్యాపారులు,బాటసారులకు ఒక పూట ఆకలి తీర్చేందుకు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు,జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు బియ్యాల అంజయ్య,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు

- జగిత్యాల జిల్లా రైతులకు వ్యవసాయ శాఖ సలహాలు



**జగిత్యాల, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** రానున్న రెండు రోజులలో జిల్లాలో చాలా చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో గాలివేగం గంటకి 30-40 కిలోమీటర్ల వేగంతో మోస్తరు వర్ష సూచన కలదని జిల్లా వ్యవసాధికారులు తెలిపారు. రైతులు తమ పంట పొలాలలో ఎటువంటి రసాయన మందులు వేయకుండా ఆర్థికంగా నష్టానికి గురి కాకుండా తాత్కాలికంగా వర్షాలు తగ్గే వరకు వాయిదా వేయాలన్నారు. జిల్లాలో మోస్తరు వర్ష సూచన ఉన్నందున, రైతులు తమ పంట పొలాలలో మురుగు నీరు బయటికి పోయే విధంగా మురుగు నీటి కాలువలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వ్యవసాయ అధికారులు పలు గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు.

## యోగా బోధకుల ఎంపికకు

# 28న ఇంటర్వ్యూ

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( నినాదం) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 90 యోగా బోధకులను నియమించనున్నట్లు పెద్దపల్లి ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ అరుణ,పెద్దపల్లి డిపిఎం విద్యాసాగర్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 15 మంది పురుషులు, 15 మంది స్త్రీలు ,పెద్దపల్లి జిల్లాలో లో 10 మంది పురుషులు 10 మంది స్త్రీలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 మంది పురుషులు 8 మంది స్త్రీలు,జగిత్యాలలో12 మంది పురుషులు,12 మంది స్త్రీలను బోధకులుగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు పురుష బోధకులు నెలకు కనీసం 32 యోగా తరగతులను, స్త్రీ బోధకులు కనీసం 20 యోగా తరగతులకు హాజరు కావాలన్నారు. పురుషులకు రూ. 8వేలు, స్త్రీలకు రూ.5 వేలు పారితోషకం ఉంటుందన్నారు. కరీంనగర్ రామ్ నగర్ లోని ఆయుష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఈనెల 28న ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ పోస్టులకు కనీస అర్హత పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ తో పాటు కనీసం ఆరు నెలల యోగా సర్టిఫికెట్ ఉండాలని తెలిపారు.అభ్యర్థులు 45 సంవత్సరంలోపు ఉండి యోగా నైపుణ్యాన్ని కలిగి ఉండాలని తెలిపారు. యోగా బోధకుల పోస్టులు పార్ట్ టైం విధానంలో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# మినీ జాతర పనులు నాణ్యతతో చేయాలి



**మొదటి పేజీ తరువాయి..**
కేంద్ర ప్రభుత్వం స్పర్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన దృష్ట్యా జాతరకు నిధులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు విడుదలయ్యే నిధులతో గద్దెల చుట్టూ ఫ్లోరింగ్ చేయడంతో పాటు నిత్యం మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర సమయంలో కోట్లాదిమంది భక్తులు రావడమే కాకుండా సెలవు దినాల్లో సైతం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి మేడారం చేరుకుంటున్నారని, వారికి సైతం వసతులు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని అన్నారు. గతంలో జాతరలో పనిచేసిన అధికారుల సూచనలు సలహాలను జిల్లాలో బాధ్యతలు చేపట్టిన కొత్త అధికారులు తీసుకోవాలని, తాను మంత్రి అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యేగా జాతర అదనపు నిధులు తేవడానికి కృషి చేస్తానని అన్నారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన పక్షంలో ములుగు జిల్లాలో జిల్లా అధికారులను భక్తులు ఎన్నటికీ మర్చిపోలేరని, ములుగు జిల్లాకు డైనమిక్ కలెక్టర్ రావడం జిల్లా ప్రజల అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు. 2022 లో జరిగిన మహా జాతర సందర్భంగా చేపట్టిన పనులకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటానని, మేడారంలో చేపట్టే పనులు శాశ్వతంగా ఉండే విధంగా అన్ని శాఖల అధికారులు చోరువ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఎండోమెంట్ ఈఓ రాజేందర్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, పీఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఇర్రిగేషన్, విద్యుత్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వసతి గృహాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి.. మంత్రి సీతక్క**
వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం మంత్రి, కలెక్టర్ విద్యార్థినిలతో కలసి అల్పాహారం చేశారు. అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని మంత్రి, కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం నాణ్యతను పరిశీలించేందుకు విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. ఉప్మా బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి తెలిపారు. అనంతరం షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహంను సందర్శించారు. విద్యార్థులను పలకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేదని నిర్వాహకులు మంత్రికి తెలుపగా, ఖాళీ స్థలంలో దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డివి హెచ్ ఓ కొమురయ్య, డి డబ్లు ఓ ఇంచార్జీ శిరీష, డి పి ఓ దేవ్ రాజ్, ఎంపిడి ఓ రామకృష్ణ, తహసిల్దార్ విజయ భాస్కర్, ఐ టి డి ఓ ఎస్ ఓ రాజ్ కుమార్, ఎంపి ఓ రహీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**శుద్ధి చేసిన మంచినీటిని అందించాలి...మంత్రి సీతక్క**
జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు సంబంధిత అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి గ్రామీణ మంచినీటి సహాయకులు, నీటి నాణ్యత, పరిరక్షణ అనే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మంచినీటి సరఫరా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి నుండి నాలుగు రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో సంబంధిత శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ మంచినీటి శాఖ అధికారులు నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ నీటి సరఫరా పై దృష్టి సారించాలని, పైపులైలను పరిశీలించి నీటిని సరఫరా చేయాలని సూచించారు. కలుషితమైన నీటిని సేవించడం వలన అనేక గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, మూత్రపిండాలు చెడిపోవడం, క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా విషయంపై ఎలాంటి ఆరోపణలు వచ్చిన సంబంధిత అధికారులు వెంటనే పత్రికా ముఖంగా వివరణ ఇవ్వాలని, కొందరు కావాలనే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని అన్నారు. మానవునికి గాలి ఎంత అవసరమో శుద్ధమైన మంచినీటిని సేవించడం అంత అవసరమని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం మంచినీటి కోసం విడుదల చేస్తున్న ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చూసుకోవాలని, నామమాత్రంగా నిర్లక్ష్యంగా పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం మండలాలకు మంచినీటి సరఫరా చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, జిల్లాలోని కొన్ని మండలాల్లో సైతం పనులు పూర్తి చేసి నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ డబ్లు ఎస్ఈ మల్లేశం, ఈఈ మాణిక్యం, డి ఈ సునిత, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ములుగు, వెంకటపూర్ మండలంలోని గ్రామాల మంచి నీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ డ్యూటీ మీట్

**మొదటి పేజీ తరువాయి..**
ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్టం అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు ఉపయోగపడుతుంది అన్నారు. పరిశోధన, పోలీస్ ఫోటోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్, స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు, విధ్వంస నిరోధక తనిఖీలు మరియు పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు, పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు. జిల్లా పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మెదక్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయుధ ధల డి.ఎస్.పి శ్రీ.రంగ నాయక్ గారు, డి.సి.ఆర్.బి. సిఐ శ్రీ.మధుసూదన్ గౌడ్ గారు,ఎస్. బి.సిఐ. శ్రీ. సందీప్ రెడ్డి గారు ఎఆర్ ఎస్.ఐ శ్రీ. భవానీ కుమార్ గారు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం

**: సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య**




**గరిడేపల్లి సెప్టెంబర్ 24(నినాదం ):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, నేరేడుచర్ల,పాలకీడు మండల కేంద్రాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి గెజిటెడ్ హెడ్మాస్టర్ ప్రమోషన్ సంబంధించి అడగగా సెప్టెంబర్ ఒకటి నుండి ప్యానల్ ఇయర్ గా ప్రకటించి పదోన్నతులు కల్పించి సంవత్సరానికి రెండుసార్లు ప్రమోషన్ వచ్చేలా చూస్తామన్నారని తెలిపారు.బదిలీ అయి రిలీవ్ కానటువంటి ఉపాధ్యాయులను రిలీవ్ చేసి వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు.317 జీవో సబ్ కమిటీ బాధిత ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని, అదేవిధంగా డీఎస్సీ రిక్రూట్మెంట్ కన్నా ముందే 317 జీవో బాధితులకు బదిలీ చేపట్టి క్యాబినెట్ కమిటీ దీనిపై త్వరలో పరిష్కారం చూపాలన్నారు.నూతన విద్యా విధానం 2020 రాష్ట్రంలో అమలు చేసి ఎన్ సి ఈ ఆర్ టీ పాఠ్యాంశాలు బోధించే విధంగా చూడాలని టిపియుఎస్ సంఘం సూచించారు. కోర్టు తీర్పు ప్రకారం నియామక ఉత్తర్వులలో 2002 సంవత్సరంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సర్వీస్ రిక్రూట్మెంట్ సర్వీస్ కి సంబంధించి డాక్యుమెంట్ స్పష్టంగా అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.వర్క్ అడ్జస్ట్మెంట్ లో ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా పాటిస్తున్నారని,మండల స్థాయి పూర్తయిన తర్వాత మిగిలిన వారిని జిల్లాకు పంపి సీనియార్టీ ప్రకారం వర్క్ అడ్జస్ట్మెంట్ చేసినట్టు చేసినట్లయితే నాణ్యమైన విద్యాబోధన అందుతుందన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవి ఉపాధ్యాయినిలకు మినిమం టైం స్కేల్ అమలు చేసి వారి సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి,నాయకులు హరిప్రసాద్,రవీందర్ రెడ్డి, తిరుమలేష్,శ్రీధర్ పాల్గొన్నారు

# ఘనంగా ద్వారంపూడి నాగిరెడ్డి జన్మదిన వేడుకలు

- కొలను హనుమంత రెడ్డి ఆశీస్సులు తీసుకున్న ద్వారంపూడి నాగిరెడ్డి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్వారంపూడి నాగి రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. ద్వారంపూడి నాగిరెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి ఆశీస్సులు పొందారు. ద్వారంపూడి నాగిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కొలను హనుమంత రెడ్డి నాగిరెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఆత్మీయులు అభిమానులు పార్టీ నేతలు ప్రత్యేకంగా కలిసి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారూ. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, తులసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జీవన్ రెడ్డి, కరణ్, రాజు చరి, యూసఫ్, నాగేంద్ర తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



కోదాడ, సెప్టెంబర్ 25, (నినాదం న్యూస్): కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో బుధవారం విషాదం చోటు చేసుకుంది. కోదాడ పెద్ద చెరువు అలుగు వద్ద చేపలు పట్టడానికి విద్యుత్ తీగలు అమర్చి చేపలు పట్టే ప్రయత్నంలో నిర్లక్ష్యంతో విద్యుత్ ఖాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఏఎస్ఐ కేపీ చారి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని అనంతగిరి రోడ్డుకు చెందిన గుడిమల్ల సతీష్ చేపలు పట్టేందుకు తన భార్య అపర్ణ బావమరిది జంపాల భద్రయ్య మరికొందరితో కలిసి అనంతగిరి రోడ్డులో గల పెద్ద చెరువు అలుగు వద్దకు వెళ్లారు. అక్కడే ఉన్న కరెంట్ ఫోన్ కరెంట్ తీగ తగిలించి మరొక చివర కరెంటు వైరు చేతులో పట్టుకుని చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన భార్య, బావమరిది భద్రయ్య కోదాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం సమయంలో మృతి చెందినట్లుగా తెలిపారు మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

# సీసీ కెమెరాలు శాంతి భద్రతలో కీలక భూమిక పోషిస్తుంది

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ( నినాదం న్యూస్ ):** సీసీ కెమెరాల వ్యవస్థ శాంతి భద్రతలను మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ సీసీ కెమెరాలు నేర నివారణ, ప్రజల రక్షణ మరియు పోలీసుల పనితీరును మరింత మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయని అన్నారు. గ్రామస్థులు సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. దొంగలను, నేరాలకు పాల్పడిన వ్యక్తులను, అల్లర్లుకు పాల్పడిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రజల సహకారం ఉండాలని, దత్తత తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటుకు. ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విడతల వారిగా నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. చెల్పూర్ ప్రాతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి, కెటిపిపి పరిశ్రమలున్నాయని తెలిపారు. చెల్పూర్ నుండి గూడెప్పాడు వరకు 660 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి వ్యాపారులు, ఉద్యోగులు, విదేశాల్లో స్థిరపడిన, ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సర్వే నంబర్ 134 లో ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చెరువులు అన్యాక్రాంతం కాకుండా రక్షణ నిమిత్తం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న 15 రోజుల్లో భూ మాతా పోర్టల్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, ఎప్పటి నుండే ప్రభుత్వ భూముల్లో సేద్యం చేస్తున్న రైతులకు పట్టాలు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలు పటిష్ఠ పర్యవేక్షణకు సీసీ కెమెరాల ఉపయోగ పడతాయని అన్నారు. ప్రమాదాలు, అధికవేగంతో వెళ్లే వాహనాలు నిశిత పరిశీలన ఉంటుందని, క్షణాల్లో సిసి కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో సిసి కెమెరాలు ద్వారా పటిష్ఠ పర్యవేక్షణ జరుగుతుందని, ఇది ప్రజలకు చాలా ఉపయోగ కరమని తెలిపారు. త్వరలో గ్రామాలు, మండలాలు, ప్రధాన కూడళ్ళలో జిల్లా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ 24 గంటలు నిశిత పరిశీలన ఉంటుందని అన్నారు. అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. శాంతి భద్రతలు పర్యవేక్షణ లో మన రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. రంగాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనం సిసి కెమెరాలు పరిశీలన ద్వారా ఛేదించామని అన్నారు. నేరాలను త్వరగా డిటెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సిసి కెమెరాల్లో వాస్తవం నిక్షిప్తం అవుతుందని అన్నారు. భద్రత కోసం ఏర్పాటు చేసిన కెమెరాలు ప్రజలు సహకారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమిటీ పర్యవేక్షణ ఉంటుందని నేరాల ఆధారాలు, ప్రమాదాలు త్వరితగతిన గుర్తించి శిక్షలు అమలయ్యేలా సిసి కెమెరాలు పని చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఎస్పి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ఈ సీసీ కెమెరాలు 24/7 పర్యవేక్షణ అందజేయడం ద్వారా, గ్రామంలో జరిగే ప్రతి చలనాన్ని రికార్డు చేస్తాయని, అనుమానాస్పద వ్యక్తులను సులభంగా గుర్తించేందుకు, నేరాలను అరికట్టేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పోలీస్ అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యమైన పిల్లలకు జన్మనిస్తారు



**కాటారం సెప్టెంబర్ 25 నినాదం న్యూస్ :** గర్భిణీ సమయం నుంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యమైన పిల్లలకు జన్మనిస్తారని అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ, డాక్టర్ వందన లు సూచించారు.పోషన మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో వీఎచ్ఎస్ఎన్డీ నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు ఎత్తు, బరువు పరీక్షించారు.బరువు తక్కువగా ఉన్న పిల్లలను,సామ్,మామ్ పిల్లలను గుర్తించారు.పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తినిపించాలని దానివల్ల ఎత్తుకు తగిన విధంగా బరువుతో ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు.అనంతరం పోషనమాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు బాలింతలు పిల్లలు ,కిషోరబాలికలు ర్యాలీ నిర్వహించారు. కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు రోజువారీ ఆహారంలో తప్పకుండా తీసుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీణ, డాక్టర్ వందన, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, అంగన్వాడీ టీచర్లు కారెంగుళ శ్రీలత,తిత్తుల రజిత,ఏఎన్ఎం రజిత,ఆశా సంధ్య, తల్లులు, గర్భిణీలు,కిషోర బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను రూపొందించి అమలు చేయాలి

- **టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందబోయిన తిరుపతి, జిల్లా అధ్యక్షుడు బానోత్ సేవా నాయక్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ( నినాదం న్యూస్ ) :** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూపాల్ పల్లి మున్సిపల్ పరిధిలోని జంగేడు ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగిందని ఈ సమావేశానికి హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందబోయిన తిరుపతి మరియు జిల్లా అధ్యక్షుడు బానోత్ సేవా నాయక్ మాట్లాడుతూ కోర్టు పరిధిలోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీసులను వెంటనే రూపొందించి, ఎంఈఓ జూనియర్ లెక్చరర్ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఈ సమావేశ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి డిఇడి తో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయుల కూడా పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో టి పి టి ఎఫ్ నాయకులు ఆలేటి సాంబయ్, మంగ సదానందం, రాజేందర్, జంపయ్య, అపర్ణ, కిరణ్మయి తదితరులు టీచర్లు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మంచినీటి సహాయకుడికి శిక్షణా కార్యక్రమాలు

**- అర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 241 గ్రామ పంచాయతిల పరిధిలోని మంచినీటి సహాయకులకు శిక్షణ శిచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల తెలిపారు. జిల్లాలో 26.9-2024 నుండి 9.10. 2024 వరకు ప్రభుత్వ సెలవులు మినహాయించి కార్యాలయాలు పనివేళల్లో 11 మండలాలలో "నల్ జల్ మిత్' కార్యక్రమము ద్వారా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మంచినీటి సహాయకుడికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహించనున్న ఈ శిక్షణా కార్యక్రమము జిల్లాలోని ప్రతి మండలంలో నాలుగు రోజులు నిర్వహించబడుతుందిని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామాలలో మంచినీటి సరఫరా, కొరకు ప్రతి గ్రామ పంచాయితీ నుండి వాటర్ మెన్ లేదా గ్రామంలోని స్థానికులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు మంచి నీటి సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా సరఫరా జరగాలని, ఇందుకుగాను వివిధ అంశాలలో మంచినీటి సహాయకుడికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నాలుగు రోజులలో రోజువారిగా చేతి పంపులు, బోర్లు మరమ్మత్తులు, బోరు లేదా బావి మోటర్లు (సింగిల్, త్రి ఫేజ్, ప్యానెల్ బోర్డులు) పైప్ లైన్ లికేజిలు, మరమ్మతులు, నల్లా కనెక్షన్ల రిపేర్లు) మరియు నీటి నాణ్యత, మంచినీటి ట్యాంకుల శుభ్రత గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వహించడానికి నలుగురు మాస్టర్ ట్రైనర్ల ను నియమించడం జరిగిందని తెలిపారు.



# మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణరావు



**కొల్చారం సెప్టెంబర్ 25( నినాదం న్యూస్) :** రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు బుధవారం నాడు కొల్చారం మండల విద్యాది కారిగా అంసాన్పల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అయినటువంటి పి. సత్యనారాయణ రావు గారు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించేటువంటి సత్యనారాయణ సార్ గారికి వేద మంత్రాలచే వైద్య శ్రీనివాస రావు శర్మ గారు ఆశీర్వదించగా మండల సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి కుమార్, రాములు, శ్రీనివాస్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అదేవిధంగా మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధర్ సార్ తో పాటు, అంసాన్పల్లి పాఠశాల సిబ్బంది, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు శాలువాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల వనరుల సిబ్బంది ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశ్లీల, విష సంస్కృతిపై పోరాడుదాం.!

### యుపీఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 25 (నినాదం)** ప్రతినిధి మియాపూర్ స్టాలిన్ నగర్ నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఆశ్లీల, విష సంస్కృతిపై ప్రతి ఒక్కరు పోరాడాలని యుపీఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు. మియాపూర్ స్టాలిన్ నగర్ లో జరిగిన ఐక్య ప్రజానాట్య మండలి (యుపిఎన్ఎం) విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. సాంకేతిక అభివృద్ధి అవుతున్నదని సంబరపడుతున్న ప్రస్తుత సమయంలో యువత భవితను నిర్వీర్యపరిచే విధంగా సోషల్ మీడియా వేదికగా ముఖ్యంగా వివిధ వెబ్సైట్లలో ఆశ్లీల దృశ్యాలు, సినిమాలు పెరిగిపోతున్నాయని దీనివలన సమాజంలో మహిళలపైన, చిన్నారుల పైన అత్యాచారాలు, హింస పెరుగుతున్నాయని అన్నారు. సమాజాన్ని, ప్రజలను విష సంస్కృతి మరింత దిగజార్చి విధంగా ఉందని వీటికి వ్యతిరేకంగా కళా రంగాలు ప్రజలు పోరాడాలని అన్నారు. యుపిఎన్ఎం ఆధ్వర్యంలో ప్రజల్ని చైతన్యం చేసే కార్యక్రమాలను తీసుకొనేందుకు ఈ సమావేశం తగిన నిర్ణయం చేసిందని తెలియజేశారు. అలాగే కళా రంగాలలో వివిధ రూపాలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలియజేశారు. యుపిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వనం సుధాకర్, తుడుం అనిల్ కుమార్, వై రాంబాబు, ఎం రాజు, గూడ లావణ్య, ధారా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సామాజిక బాధ్యత

**-ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాదయ్య కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం**

**-బిజెపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్**



**చేవెళ్ల సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్ ):-**
చేవెళ్ల మండలం రావుల పల్లి గ్రామానికి చెందిన యాదయ్యను అనారోగ్యంతో ఆలివ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న, ఆయన ను వారి పరామర్శించి కుటుంబ సభ్యులకు బిజెపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్ మనోధైర్యాన్ని కల్పించారు. డాక్టర్ తో మాట్లాడి యాదయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం 20,000 వేలు ఆర్థిక సహాయాన్ని బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, బొబ్బిలి కుమార్ గౌడ్, డాక్టర్ విజయకుమార్, గోటురి శంకర్ గౌడ్, పెద్దోళ్ళ కృష్ణ, కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... యాదయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. మీరు ఇచ్చే ఆర్థిక సాయం యాదయ్య చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దాతలు 9515087612,9652733847 నెంబర్లకు ఫోన్ పే గాని గూగుల్ పే గాని చేసి యాదయ్య కుటుంబ సభ్యులకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సహాయం చేసిన నాయకులకు యాదయ్య కూతుళ్లు ధన్యవాదాలు తెలిపారు.

## బౌరంపేటలో ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

### సింహపురి కాలనీ పార్కులో మొక్కలు నాటిన బిజెపి నేతలు





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీందయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా బౌరంపేట్ సింహపురి కాలనీ “ఏ” బ్లాక్ పార్క్ స్థలంలో బీజేపీ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు భరోసా ఇస్తూ ఎలాంటి సమస్య వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటానని అవసరం ఐతే కాలనీ అభివృద్ధి కి ఎంపీ తో మాట్లాడి కేంద్రం ఎంపీ లార్డ్స్ నిధులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి,డి ప్రభాకర్ రెడ్డి, ప్రమోద్ కుమార్,డి సీతారాంరెడ్డి,సర్గారి సత్తిరెడ్డి, రాజేశ్వర్, విజయ్ కృష్ణమోహన్ రెడ్డి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బహుళ పంటలతో అధిక లాభాలు

**-శాసనసభ్యులు కాలే యాదయ్య**

**-రాష్ట్ర ఉద్యాన శాఖ ఆర్టికల్చర్ ఆధ్వర్యంలో పామాయిల్ మొక్కల పెంపకం కార్యక్రమం**

**వ్యవసాయ క్షేత్రంలో మూడు నాలుగు పంటలు చేయడం రైతుకు లాభం: ఎమ్మెల్యే**






**చేవెళ్ల సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్ ):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పోతుగల్ రెవెన్యూ పరిధిలోని,శ్రీ క్రిష్ణ దేవాలయం తాళ్ల శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యాన శాఖ(హార్టికల్చర్) ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో పామాయిల్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ హార్టికల్చర్, పామాయిల్ తోటలు,తోట పంటలు, సాధారణంగా పండ్లు, కూరగాయలు మరియు అలంకారమైన మొక్కలతో వ్యవహరించే మొక్కల వ్యవసాయ శాఖ రైతులు ఆర్థికంగా నిలబడాలంటే ఒకే వ్యవసాయ క్షేత్రంలో మూడు, నాలుగు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు,తద్వారా ఒక పంట ద్వారా నష్టం వాటిల్లినా, ఇతర పంటల ద్వారా ఆర్థిక భరోసా వస్తుందని,కాబట్టి రైతులందరూ ఇలాంటి అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఉద్యాన శాఖ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పనిచెయ్యరు, ప్రజలు చేస్తే కూల్చేయడం ఏమిటి?

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్)** గాజులరామారం డివిజన్,రావినారాయణ రెడ్డి నగర్ లో గత నెల కురిసిన వర్షాలకు అక్కడి చెరువులు,క్వారీలు కబ్జాలకు గురికావడం వల్ల నీరు రోడ్లపై చేరడమే కాకుండా,లోతుగా ఉన్న గల్లీలో నేటికీ వరదలా ప్రవహిస్తుండటంతో రోడ్డుపై పాకురు చేరి అనేక మంది గాయాల పాలు అవుతున్నారు. విషయమును గమనించిన స్థానిక ప్రజలు రోడ్లపై నీరు వెళ్ళడానికి కొద్దిగా మరమత్తులు చేసుకుంటూ ఉంటే మునిసిపల్ అధికారులు సిబ్బంది వచ్చి స్థానికులను అభినందించడం మరిచి వాటిని కూల్చివేయడం ఏమిటని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అధికారుల తీరును ప్రశ్నించారు. అధికారుల ఆనాలోచిత విధానమును ప్రశ్నిస్తే మాకు తెలియకుండా జరిగిందని అందుకే కూల్చి వేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గత నెలలో మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి సమస్యను చూసి పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు పరిష్కరించలేదని చిన్న సమస్యను పరిష్కరించడానికి ఎన్ని నెలలు కావాలని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల మధ్య గొడవలకు దారితీస్తుందని ఎద్దేవా చేశారు. అధికారుల పని తిరు ఈ ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత తీసుకువస్తుందని ఇలాంటి అధికారులను ప్రభుత్వం గుర్తించి నిరంతరం నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఫోన్ లిఫ్ట్ చెయ్యట్లేదని,అలాంటి అధికారి ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని అన్నారు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే ప్రజలతో మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా స్థానికులే మళ్ళీ రోడ్డును శుభ్రం చేసుకొని నీటిని మళ్లించారు.ఈ కార్యక్రమంలో బస్తి వాసులు శ్రీనివాస్, శ్రీహరి,స్వామి, వరలక్ష్మి, మాధవి,ప్రమీల,శోభ,మిన్నె,తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన వికారాబాద్ బిఆర్ఎస్ శ్రేణులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్:** బుధవారం నాడు తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను వికారాబాద్ మాజీ శాసనసభ్యులు ఆనంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులతో సమావేశమయ్యారు, వికారాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న పలు రాజకీయ అంశాలపై చర్చించి కార్యకర్తలకు అండగా ఉండాలని కోరినట్టు సమాచారం, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మాజీ జెడ్పిటిసిలు మధుకర్, మహిపాల్, వికారాబాద్




పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచయ్య, కౌన్సిలర్లు అనంతరెడ్డి, గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి యాదయ్య, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య అభివృద్ధికి డ్యూటీ మీట్‌ల నిర్వహణ

**జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి.. పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు, జోనల్ స్థాయికి ఎంపిక**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డ్యూటీ మీట్ నందు ముఖ్యంగా నేర పరిశోధన, నేర స్థల పరిశోధన, విఐపి మూమెంట్, యాంటీ సబటిజ్ చెక్, డాగ్ స్క్వాడ్ యొక్క పనితనం, ఫింగర్ ప్రింట్ పై పరిశోధన, బాంబు డిస్పోజల్ టీం యొక్క విధులు, కంప్యూటర్ పై నైపుణ్యం, నేరా స్థలం నందు ఫోటోగ్రఫీ, అవాంఛనీయ సంఘటనలో సంభవించినప్పుడు వీడియోగ్రఫీ చేయు విధానం లాంటి అంశాలలో రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పంపించడం జరుగుతుంది. కొన్ని అంశాలు ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వారికి,



మరికొన్ని అంశాలు ఏఎస్ఐ నుండి కానిస్టేబుల్ వరకు పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితనాన్ని మెరుగుపరిచేందుకు, పెంపొందించేందుకు జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లను నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి డ్యూటీ మీట్ లలో పాల్గొన్నప్పుడు తమకు ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని, ప్రస్తుత సమాజంలో నేరగాళ్లు ఉపయోగిస్తున్న నూతన పద్ధతులను తెలుసుకోవచ్చని, నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని, ట్రైనింగ్ నందు వాస్తవానికి ఉన్న భేదాలను గమనించవచ్చని, నేరం జరుగు పద్ధతులను పరిశోధించే పద్ధతులను వివరంగా అర్థం చేసుకొని తమ విధులను ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఉన్నతాధికారులు మరియు అనుభవం ఉన్న అధికారుల ద్వారా నివృత్తి అవుతాయని తెలిపారు. కొన్ని మౌకిక పరీక్షలకు డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో జిల్లా డిసిఆర్బి డిఎస్పి జానయ్య గారు,ఏఆర్ డిఎస్పి వీరేష్ గారు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు గారు,డాక్టర్ నిఖిల్ గారు,జిల్లాలోని ఇన్స్పెక్టర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు,ఎస్ఐ ,ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోరాటాలతోనే... గిరిజనుల సమస్యలు పరిష్కారం

## సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 25:నినాదం న్యూస్,**పోరాటాలతోనే గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయని, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్య వర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు శ్యామలలతఆధ్వర్యంలో అక్టోబర్ 6 నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్ దళితభవన్‌లో తెలంగాణ గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ గిరిజన తండాల్లో సరైన వసతులు లేవని, సంఘటితంగా ఏకమై పోరాడితేనే మనుగడ సాధిస్తామని అన్నారు. సాంస్కృతిక పోరాటంలో భాగంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో అక్టోబర్ 6న బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్యామల లత కోరారు. ఈ కార్యక్రమంలో




సీపీఐకార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్, స్వరూప, యాదయ్య, ఎల్లయ్య, రవినాయక్, మల్లికమ్మ, నర్సింహా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత కూన వెంకటేష్ గౌడ్ స్మారకంగా షాపూర్ నగర్‌లో అన్నదానం

**ముఖ్య అతిథిగా హాజరైన కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్.**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** దివంగత నాయకుడు కూన వెంకటేష్ గౌడ్ ను స్మరించుకుంటూ వారి సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులు, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం షాపూర్ నగర్ లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకుడు, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, సనత్ నగర్ నియోజకవర్గాల్లో కూన వెంకటేష్ గౌడ్ సుపరిచిత నాయకుడుగా ప్రజలకు విశేష సేవలు అందించారని అన్నారు.





అర్ధరాత్రి తలుపుకొడితే కూడా ఆపన్న హస్తం అందించే గొప్ప నాయకుడని కొనియాడారు. ఆ మహా నాయకుడి ఆత్మకు శాంతి కలగాలని కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాచోటి సత్యనారాయణ గౌడ్, పలువురు నాయకులు, కూన వెంకటేష్ గౌడ్ అభిమానులు పాల్గొన్నారు

# జన్మదినం రోజున నోట్ పుస్తకాలు పంపిణీ



**చేవెళ్ల సెప్టెంబర్ 25(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం కౌకుట్ల గ్రామం మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ ఇనాయత్ కొడుకు అబ్దుల్ అర్హాన్ 2వ జన్మదినం సందర్భంగా కౌకు%శీ%ట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు 60 మందికి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, షాప్ నర్స్, ఎరోజర్, మరియు ఉర్దు మీడియం 10 మంది పిల్లలకు పలకలు బాల్పాలు,అంగన్వాడి 1, అంగన్వాడి 2, లకు 40 మంది పిల్లలకు పలకలు,బల్పాలు పంచడం జరిగినది. ఈ కార్యక్ర మంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఇనాయత్, వార్డు సభ్యులు కె.రాజు, మహ్మద్ గౌస్,తలారి మహేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజేందర్, అంగన్వాడి వన్ టీచర్ పుష్ప అక్క,బొజ్జ సత్యనారాయణ,దుగ్గ రత్నం,బస రాజు,వడ్డే రవి,మల్లేష్ గౌడ్ మహమ్మద్ ఇమ్రాన్, అంగన్వాడి అయలు నరేగూడెం కవిత,తహారా బేగం , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం

**చేవెళ్ల సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని




వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా చైర్మెన్ కానాపురం పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ గా బేగరి రాములు, డైరెక్టర్లు లను ఏఆర్ ఫుడ్ కోర్ట్ మేనేజ్మెంట్ ఘనంగా శాలువాతో పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇబ్రహీంపల్లి మల్లేష్ గారు, పడాల రామచంద్రయ్య ఎండి హనీప్ మరియు ఏ ఆర్ ఫుడ్ కోడ్ మేనేజ్మెంట్ పాల్గొనడం జరిగింది.

# బెల్ట్ షాపులు బందు చేయండి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మహేష్.**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్: బంట్వారం మండల కేంద్రంలో వైన్ షాప్ ఉండగా మండల కేంద్రంతో పాటు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొన్నాయని, కిరాణా షాపులు వాటికి అడ్డాలుగా మారి మద్యం ఏరులై పారుతుందని ఉదయం నాలుగు గంటల నుండి మొదలుకొని మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, ప్రజలను మద్యానికి బానిసలుగా చేసి ఆదాయాన్ని ఆర్జించడమే లక్ష్యంగా కళ్ళు మూసుకొని ఉండడం సరికాదని, గత ప్రభుత్వం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుందని ఆరోపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కూడా అదే తంతు కొనసాగడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వం అధికార యంత్రాంగం ఈ విషయంపై చొరవ తీసుకొని బెల్ట్ షాపులను మూయించే ప్రక్రియ మొదలు పెట్టకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయాల ముట్టడి ధర్నా కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరుగుతుందని, మండల తాసిల్దార్ కార్యాలయం, రక్షక బటనిలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.